https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 315 | కర్నూలు | గురువారం 28 మార్చి 2024

పేజీలు 8 | వెల రూ.5.00

Published From Kurnool | Vijayawada | Ananthapuram | Kadapa | Chittor | Nellure | Prakasham | East Godavali | West Godavari | Hyderabad





# యువత కోసం 20 లక్షల ఉద్యోగాలు

మిగతా 2లో

- అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు
- ఎన్నికలు రావడంతో తాడేపల్లి దాటి వస్తున్న ముసుగు వీరుడు
- అధికారంలోకి అన్ని రాష్ట్రాల సిఎంల ఆస్తి..ఒక్క జగన్ వద్దే ఉంది
- రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే ఎన్నికల పొత్తులు
- జబర్దస్త్ ఎమ్మెల్యే రోజా చేసిందేమీ లేదు
- పుత్తూరు, నగరి ప్రజాగళం సభల్లో చంద్రబాబు విమర్శలు

చిత్తూరు,మార్చి27(శ్రీచక్ర) యువత కోసం 20లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రకటించారు.ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి.. ఒక్క జగన్మోహన్



2లో

## ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఏదీ

నియామక పత్రాలతోనే మభ్య పెడితే ఎలా

మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత ప్రవీణ్



2లో

## ఓటర్లు మార్పు కోరుకుంటున్నారు

బిజెపి కూటమికి 400 సీట్లు దాటడం ఖాయం

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై

## రాజేంద్ర నగర్‌లో కొత్త హైకోర్టు

శంకుస్థాపన చేసిన సుప్రీం సిజె చంద్రచూడ్



హైదరాబాద్,మార్చి27(శ్రీచక్ర) రాజేంద్రనగర్‌లో నూతన హైకోర్టు నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేశారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో సీజేఐతో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సీజేఐ అన్నారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సకల హంగులతో 100 ఎకరాల్లో రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణం చేపట్టనున్నారు. హైకోర్టుకు కేటాయించిన స్థలంలో ఆధునిక వసతులతో హైకోర్టు భవనంతో పాటు జడ్జిలకు నివాసాలను కూడా నిర్మించనున్నారు

## ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడిని తానే

- దుబ్బాక ఎన్నికల్లో మా ఫోన్లు ట్యాప్ చేశారు
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- డిజిపికి ఫిర్యాదు చేసిన బిజెపి నేత రఘునందన్ రావు

2లో



## ఇడుపులపాయలో వైఎస్ సమాధి వద్ద నివాళి

మిగతా 2లో

ఎన్నికల ప్రచార బస్సుకు ప్రారంభం

తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్న జగన్






అమరావతి,మార్చి27(శ్రీచక్ర) వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార బస్సు యాత్రను ప్రారంభించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని తండ్రి వైఎస్సార్ సమాధివద్ద నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. 21 రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలల్తో మేమంతా సిద్దం పేరుతో బస్సుయాత్ర, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసిన జగన్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై అమెరికా వ్యాఖ్యలు

తీవ్రంగా పరిగణించిన కేంద్రం



న్యూఢిల్లీ,మార్చి27(శ్రీచక్ర) మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ అరెస్టు వ్యవహారంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడం చర్చనీయాం శంగా మారుతోంది. మొన్నామధ్య జర్మనీ దీనిపై ప్రకటన విడుదల చేయగా.. తాజాగా అగ్రరాజ్యం అమెరికా (జాం) కూడా స్పందించింది. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన భారత్ చర్యలు చేపట్టింది. దిల్లీలోని యూఎస్ దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బెనా బుధవారం

మిగతా 2లో

# యువత కోసం 20లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజి (తరువాయి)

లండ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు. ఈయన తాను పేదవాడు అని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.చిత్తూరు జిల్లా పుత్తూరులో నిర్వహించిన ప్రజాగళం ప్రచారసభలో ఆయన ప్రసంగించారు. అధికారంలోకి వచ్చాక .. 60 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.'చదువుకున్న యువతకు ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? యువతకు ఉద్యోగాలు రావాలంటే ఎన్డీయేకు ఓటు వేయాలి. ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు చెప్పే వ్యక్తి జగన్. ఆయనో అబద్ధాల కోరు. బోగస్ సర్వేలు చేయిస్తారు. రాజకీయాలకు పనికిరాడు. పేదల మనిషి ఎవరో.. పెత్తందారు ఎవరో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మేం ప్రారంభించామనే అన్న క్యాంటీన్లు రద్దు చేశారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు తీసుకొస్తాం. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే పొత్తు పెట్టుకున్నాం. కేంద్రంలో మళ్లీ భాజపానే అధికారంలోకి వస్తుంది. ఐదేళ్ల ప్రజల ఆవేదన.. వచ్చే ఎన్నికల్లో అగ్నిగా మారాలని అన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌ను ఓడించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. మేం ఉన్నప్పుడు ఐదేళ్లపాటు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. పేదల కష్టాలు ఏమాత్రం తెలియని వ్యక్తి జగన్. రూ.60ల మద్యాన్ని రూ.200లకు అమ్ముతున్నారు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరిగిందా.. తగ్గిందా? పేదలను నిరుపేదలుగా మార్చిన పెత్తందారు జగన్. పేదల జీవితాల్లో వెలుగులు చూపించే బాధ్యత నాది. మహిళలను వేధించిన వారు బాగుపడినట్టు ఎక్కడా లేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆడబిడ్డ నిధి ఇస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏటా రూ.20వేలు ఇస్తాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తాం. మేం వచ్చాక ఐదేళ్ల పాటు కరెంటు ఛార్జీలు పెరగవు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తెస్తాం. నగరిలో



ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత నాది అని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని మార్చే తేదీ మే 13. జగన్ అహంకారం కూలిపోయి, తాడేపల్లి ప్యాలెస్ ను బద్దలు కొట్టేది ఆ రోజే. సొంత తోబుట్టునే అవమానించిన రాక్షసుడు జగన్. మహిళను బాధపెట్టిన ఎవరూ బాగుపడలేదని వైఎస్ జగన్‌పై చంద్రబాబు ధ్వజమెత్తారు. పన్నుల భారం లేని పరిపాలన అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ ప్రజల్ని గొర్రెలను కొన్నట్టుగా కొని ఇష్టానుసారం చేశారని, ముసుగు వీరుడు మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని పంచ్‌లు వేశారు. విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసిన పెత్తందారు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను రద్దు చేసిన పెత్తందారుడు జగన్. దళితుడిని చంపి ఇంటికి పంపిన వారితో కులికే పెత్తందారుడు జగన్. అలాగే

నగరి ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఆర్కే రోజాపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. జబర్దస్త్ ఎమ్మెల్యే రోజా నియోజకవర్గానికి ఏమీ చేయలేదని మండిపడ్డారు. మున్సిపాలిటీలో పదవి ఇస్తామని రూ.40 లక్షలు తీసుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. నగరి నియోజకవర్గంలో అడుగడుగునా అరాచకం రాజ్యమేలుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక దోపిడికి అడ్డూ అదుపు లేదన్నారు. చివరికీ మట్టిని కూడా వదలడం లేదని చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భాను ప్రకాష్ ప్రజలు మెచ్చిన నాయకుడని చంద్రబాబు ప్రశంసించారు. ప్రజలు కోరడంతో టికెట్ ఇచ్చానని వివరించారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడుని తలపించేలా భాను ప్రకాష్ ప్రజా సేవ చేస్తారని వివరించారు. భానుని ఆ విధంగా తయారు చేస్తానని చంద్రబాబు జనాలకు వివరించారు. దివంగత గాలి ముద్దుకృష్ణమ నాయుడు కుమారుడు భాను ప్రకాశ్ అనే సంగతి తెలిసిందే. పవర్ రూములకి 400 యూనిట్ల కరెంట్ ఇస్తాం అని చెప్పి సీఎం జగన్ మాట తప్పారని చంద్రబాబు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కార్మికులకు 500 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని చంద్రబాబు హామీనిచ్చారు. పవర్ లూమ్ కార్మికులకు 5 యూనిట్ల కరెంట్ ఫ్రీగా ఇస్తామని వివరించారు. నింద్ర షుగర్ ఫ్యాక్టరీ తిరిగి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నగరిలో పారిశ్రామిక వాడను తీసుకొస్తామని ప్రకటించారు. టెక్స్ టైల్ పార్క్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఉద్యోగం కోసం ఇక్కడి నుంచి చెన్నై వెళ్లే పరిస్థితి ఇకపై ఉండదని చెప్పారు. నగరికి నీళ్లు తీసుకొచ్చే వేణుగోపాల సాగర్ హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. నగరి పుత్తూరులో సమ్మర్ స్టోరేజ్ పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడిని తానే

హైదరాబాద్,మార్చి27 (శ్రీచక్ర) ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటి బాధితుడిని తానేనని,. కేసీఆర్ ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేయలేదని బిజెపి మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక ఎన్నికల్లో నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారు..వారిపై చర్యలు తీసుకోవాలని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు డీజీపికి ఫిర్యాదు చేశారు. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అరెస్ట్ అయిన డిఎస్పీ చెప్పారని మీడియాలో వచ్చింది.. అప్పుడే నేను డీజీపికి ఫిర్యాదు చేశానని రఘునందన్ రావు అన్నారు. నేను అనుమానించినట్లుగానే నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారని రుజువైంది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా కేసీఆర్, రెండో ముద్దాయిగా హరీష్ రావు, మూడో ముద్దాయిగా అప్పటి మెదక్ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చి.. ఇప్పటికైనా నిష్పక్ష పాతంగా విచారణ చేయాలని సీఎంరేవంత్ రెడ్డికి, చీఫ్ జస్టిస్ కు విజ్ఞప్తి చేస్తున్నానని రఘునందన్ రావు అన్నారు. గతంలో బేగంపేట్ కోటి రూపాయలు పట్టుబడ్డ కేసులో ప్రస్తుత ఎమ్మెల్యేలు రాజ్ గోపాల్ రెడ్డి, వివేక్ వెంకట్ స్వామిలు కూడా బాధితులే.. ఆకేసు కూడా ముందుకు పోలేదు. వారు కూడా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు రఘునందన్ రావు.

అప్పటి డీజపీ, ట్యాపింగ్ పరికరం కొన్న డీఎస్పీ , పీఏ, కేసీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు లను విచారణ చేసి బాధ్యతలను అరెస్ట్ చేస్తారని నమ్ముతున్నా అని రఘునందన్ రావు అన్నారు. కోర్టు న్యాయమూర్తుల ఫోన్లను కూడా విన్నారని చంద్రబాబు కూడా చెప్పారు.. సీజేఐకి ఫిర్యాదు చేయాలని న్యాయమూర్తులను కోరుతున్నానని అన్నారు రఘునందన్ రావు. కర్ణాటక, ఆంధ్రలోని రాజకీయ నాయకులను ట్యాపింగ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిని బెదిరించి రెండు కోట్ల నగదును తెచ్చారని.. 13 కోట్లు విలువైన బాండ్స్ ను కొనిపించారని రఘునందన్ రావు ఆరోపించారు.

# ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఏదీ

హైదరాబాద్,మార్చి27:(శ్రీ చక్ర) కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆర్భాటంగా 614 మందికి ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిందని, కానీ 40 రోజులైనా వారిని ట్రెయినింగ్‌కు పిలువకపోవడంతో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని బీఆర్ఎస్ కీలక నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఈ మేరకు నియామక పత్రం అందుకుని ట్రెయినింగ్ కోసం ఎదురుచూస్తున్న ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ రాసిన లేఖను ఆయన తన పోస్టుకు జత చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన చేతిలో ఏమీ లేదని చెప్పినట్టుగా బాధితులు ఆవేదన చెందుతున్నారని తను ఎక్స్‌లో పోస్ట్ చేసిన లేఖలో ఉన్న అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉన్నదా అని ప్రశ్నించారు. అది (ప్రభుత్వం) కనిపిస్తే దయచేసి దాని జాడ చెప్పిండంటూ వ్యంగ్య ధోరణిలో తన ఎక్స్ ఫాలోవర్స్‌ను కోరారు.

# ఏపీ బీజేపీ లిస్ట్..

## ఊహించినట్టే వాళ్లకు మొండిచేయి



आन्ध्र प्रदेश
Andhra Pradesh
विधानसभा चुनाव 2024

| क्र॰ | विधानसभा का नं॰ एवं नाम | | उम्मीदवार का नाम |
|---|---|---|---|
| 1. | 7 | एचेरला Etcherla | श्री एन ईश्वर राव Shri N Eswara Rao |
| 2. | 23 | विशाखापत्तनम उत्तर Visakhapatnam North | श्री पी विष्णु कुमार राजू Shri P Vishnu Kumar Raju |
| 3. | 28 | अराकू घाटी (अजजा) Araku Valley (ST) | श्री पांगी राजाराव Shri Pangi Rajarao |
| 4. | 40 | अनापर्थी Anaparthy | श्री एम शिव कृष्णम राजू Shri M Shiva Krishnam Raju |
| 5. | 73 | कैकलूर Kaikalur | श्री कामिनेनी श्रीनिवास राव Shri Kamineni Srinivas Rao |
| 6. | 79 | विजयवाड़ा पश्चिम Vijaywada West | श्री वाई एस चौधरी Shri Y.S. Chowdary |
| 7. | 124 | बद्वेल (अजा) Badvel (SC) | श्री बोज्जा रोशन्ना Shri Bojja Roshanna |

1

| क्र॰ | विधानसभा का नं॰ एवं नाम | | उम्मीदवार का नाम |
|---|---|---|---|
| 8. | 131 | जम्मलमडुगु Jammalamadugu | श्री सी आदिनारायण रेड्डी Shri C Adinarayana Reddy |
| 9. | 146 | अदोनी Adoni | डॉ. पी.वी. पार्थसारथी Dr. P.V. Parthasarathi |
| 10. | 160 | धर्मावरम Dharmavaram | श्री वाई. सत्य कुमार Shri Y. Satya Kumar |

ఎన్టీఆర్:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. పొత్తులో భాగంగా తాము తీసుకున్న మొత్తం 10 స్థానాలకు అభ్యర్థులను బుధవారం సాయంత్రం ప్రకటించింది.తొలి నుంచి ఊహించినట్లే అసలైన బీజేపీ నేతలకు మొండి చేయి ఇచ్చింది అధిష్టానం.బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుతో పాటు మాధవ్, విష్ణువర్ధన్‌రెడ్డిలకు అసెంబ్లీ టికెట్లు దక్కలేదు. యువమోర్చా మాజీ జాతీయ కార్యదర్శి సురేష్‌కు నిరాశే ఎదురైంది. అయితే.. నిన్న బీజేపీలో చేరిన టీడీపీ నేత రోషన్‌కు బద్వేల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ లభించింది. సుజనా చౌదరి, రోషన్‌లకు టికెట్లు దక్కడంతో.. ఇక్కడా టీడీపీ అధినేత చంద్రబాబు తన రాజకీయం చూపించారని సీనియర్లు వాపోతున్నారు.

బీజేపీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా..

ఏపీ బీజేపీ జాబితాపై అసంతృప్తి జ్వాలలు వెల్లువెత్తున్నాయి. మొదటి నుంచి ఉన్నవాళ్లకు అన్యాయం జరిగిందనే మాట వినిపిస్తోంది. సీనియర్లతో పాటు నాగోతు రమేష్‌నాయుడు, వల్లూరి జయప్రకాశ్, వరదాపురంలకు కూడా టికెట్ దక్కలేదు. నాలుగు ఓట్లు లేనివాళ్లకు సీట్లు ఇచ్చిందంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు పలువురు. బద్వేల్ టికెట్ దక్కించుకున్న రోషన్ మీటింగ్‌లో టీడీపీ నేతలు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. "ఆయనొక్కడే బీజేపీ కండువా వేసుకుంటాడు. ఈ ఒక నెల బీజేపీ కండువా కప్పుకుని ప్రచారం చేస్తారు. ఆ తర్వాత ఎప్పటిలాగే తెలుగుదేశం నాయకుల ఉందాం" అంటూ బహిరంగంగానే వాళ్లు వ్యాఖ్యానించడం గమనార్హం.

జనసేనకు షాక్

విజయవాడ వెస్ట్‌లో టికెట్ ఆశించిన పోతిన మహేష్‌కు షాక్ తగిలింది. బీజేపీకి టికెట్ వెళ్తుందనే ప్రచారం నడిచినప్పటికీ.. పవన్‌పై నమ్మకంతో టికెట్ తనకే వస్తుందని మహేష్ నమ్మకంగా ఉన్నారు. ఈ క్రమంలో రిలే దీక్షలు చేస్తూ వస్తున్నారు. అయినా మహేష్‌కు మొండిచేయి మిగిలింది. దీంతో ఆయన రెబల్‌గా పోటీ చేస్తారనే చర్చ నడుస్తోంది.

# కేజ్రీవాల్ అరెస్ట్‌పై అమెరికా వ్యాఖ్యలు

(మొదటి పేజి (తరువాయి)

సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చారు. దాదాపు 30 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని మేం భావిస్తున్నాం. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. లేదంటే సంబంధాలు దెబ్బతింటాయి. భారత న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఇందులో కచ్చితమైన, సమయానుకూల ఫలితాలు వస్తాయి. దీనిపై అంచనాలు వేయడం సరికాదు' అని అగ్రరాజ్యానికి విదేశాంగశాఖ స్పష్టంగా చెప్పింది. కేజ్రీవాల్ అరెస్టుపై ఈ-మెయిల్‌లో అడిగిన ఓ ప్రశ్నకు అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మంగళవారం బదులిచ్చారు. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై దిల్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. 'భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్.. ఆ దేశ రాయబారికి సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.

# కేరళ సీఎం విజయన్ కూతురిపై ఈడీ కేసు



(శ్రీచక్ర) న్యూఢిల్లీ: కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌తో పాటు ఆమె ఐటీ కంపెనీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేశాయి.వీణా విజయన్ కంపెనీకి ఓ సంస్థ అక్రమ చెల్లింపులు చేసిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ) ఫిర్యాదు చేయడంతో ఈడీ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.రూ.1.72 కోట్ల చెల్లింపులుకొచ్చికి చెందిన కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటిల్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీకి, వాణి విజయన్ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్‌ల మధ్య వ్యాపార ఒప్పందం జరిగింది. ఒప్పందం మేరకు ఎటువంటి సేవలు అందించనప్పటికీ 2017- 2018 మధ్య కాలంలో సీఎంఆర్ఎల్.. ఎక్సాలాజిక్ సొల్యూషన్స్‌కి రూ.1.72 కోట్ల చెల్లింపులు జరిపింది.

# ఓటర్లు మార్పు కోరుకుంటున్నారు

చెన్నై,మార్చి27 తమిళనాట ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిజెపికి గతంలో లేనంతగా ప్రజల్లో ఆదరణ పెరిగిందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై అన్నారు. తమిళనాడులో ద్రవిడ పార్టీల వ్యామోహం నుంచి ప్రజలు బయటపడే ఆలోచన చేస్తున్నారని అన్నారు. అందుకే ఇప్పుడు మార్పు రాకుంటే మరెప్పుడూ రాదని, అందుకోసం తాను నిరంతరం శ్రమిస్తున్నానంటూ కోయంబత్తూర్ లోక్‌సభ నియో జకవర్గ బీజేపీ అభ్యర్థి అన్నామలై అన్నారు. కోవై లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని తిరుప్పూర్ జిల్లా పల్లడం శాసనసభ నియోజకవర్గంలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్పును కోరుకుందామని అంటూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అన్నామలై మాట్లాడుతూ... ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు వ్యత్యాసమైనవని, ఈ ఎన్నికల్లో బీజేపీ తప్పక గెలవాల్సి ఉందన్నారు. 400 స్థానాలు బీజేపీ చేజిక్కించుకొనేలా ఓటర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం విరామం లేకుండా శ్రమిస్తున్నారన్నారు. తన తల్లిని చూసి రెండు నెలలు గడించిందన్నారు. ఈ నియోజకవర్గ ప్రస్తుత ఎంపీ ఎవరో కూడా ప్రజలకు తెలియదని, కానీ తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నో సార్లు నియోజకవర్గంలో పర్యటించానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అవసరమని, తనకు అవకాశం కల్పిస్తే సాధించుకు వస్తానని తెలిపారు. బీజేపీ(ఃఏఖ) అధికారంలో ఉన్న గుజరాత్‌లో 50 శాతం వ్యవసాయం పెరిగిందని, కానీ,

రాష్ట్రంలో 14 శాతం తగ్గిందన్నారు. బీజేపీ కూటమి అభ్యర్థులను 40 నియోజకవర్గాల్లో గెలిపించాల్సిన అవసరం తనపై ఉందన్నారు. అందువల్లే తాను కలుసుకోలేదని భావించకుండా, మోదీయే అన్నామలై అనుకొని ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరో ఐదేళ్లు మీకు సేవ చేసుకొనే అవకాశం తనకు కల్పించేందుకు మరో 25 రోజులు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు మంత్రి టీఆర్బీ రాజా డబ్బు సంచులతో తిరుగుతున్నారన్నారు.

# ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళి

(మొదటి పేజి (తరువాయి)

పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపారు. బస్సు యాత్ర వేంపల్లి ,వీరపునాయునిపల్లి, ఉరుటూరు, యర్రగుంట, సున్నపురాళ్ల పల్లి మీదుగా నిర్వహించి ప్రొద్దుటూరులో సాయంత్రం నిర్వహించే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. అక్కడి నుంచి దువ్వూరు, చాగలమర్రి క్రాసింగ్ మీదుగా ఆళ్లగడ్డకు చేరుకుని అక్కడే రాత్రి బస చేస్తారని పార్టీ శ్రేణులు వెల్లడించారు. మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభమైంది. గత ఎన్నికల కు ముందు ప్రతిపక్ష నేతగా అనేక హామీలను సీఎం జగన్ ఇచ్చారు. వాటిని నెరవేర్చకపోతే ఈ ఎన్నికల్లో ఓటడగనని అప్పుడే చెప్పారు. సంపూర్ణ మద్యపాన నిషేదం చేయకున్నా ఓటడగబోనని తెలిపారు. సీపీఎస్ ను వారంరోజుల్లో రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తానని చెప్పి.. జీపీఎస్ ను తెచ్చి ఉద్యోగులను త్రిశంకు స్వర్గంలో జగన్ ఉంచారు. వైసీపీకి 25కు 25 ఎంపి సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా సాధించి తీరుతాం అన్నారు. రాజ్య సభ సీట్లు కలుపుకుంటే అంతకు మించి ఇచ్చినా హోదా ఊసే లేదు. అధికారంలోకి వచ్చాక హోదా విషయంలో వినతి పత్రాలకు మాత్రమే జగన్ పరిమితమయ్యారు మినహా



కేంద్రం మెడలు వంచిందీ లేదు.. హోదా అడిగిందీ లేదు. కాళ్లు, గెడ్డాలు పట్టుకోని హోదా కోసం బతిమాలగలం... తప్ప కేంద్రాన్ని ఎదిరించలేం అంటూ జగన్ చేతులెత్తేశారు. ప్రత్యేక హోదా సాధన కోసం అప్పట్లో టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని పదే పదే ప్రశ్నలు అడిగారు. ఇప్పుడు హోదా అంశంపై జనానికి జగన్ ఏం చెపుతారంటూ విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. నేటికీ విశాఖ రైల్వే జోన్‌పై జగన్ నోరు మెదపిన పాపాన పోవడం లేదు. పోనీ అధికారంలోకి వచ్చాక ధరలను అలాగే ఉంచారా? అంటే అదీ లేదు. నిత్యావసరాల నుంచి విద్యుత్ చార్జీలు, బస్సు టికెట్ రేట్లను అనేక సార్లు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారు. పెరుగుతున్న నిత్యవసరాల ధరలను స్థిరీకరిస్తామని ఆఖరుకు జగన్ చేతులెత్తేశారు. పైగా మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పారు. అది జరగకపోగా.. జే బ్రాండ్‌ల పేరిట సొంతంగా మద్యాన్ని తయారు చేసి మరీ జనాన్ని మత్తులో ముంచేశారు.

## శ్రీ సుధీంద్ర తీర్థుల ఆరాధన



మంత్రాలయం, మార్చి 27,(శ్రీచక్ర) : కర్నాటక రాష్ట్రం నవబృందావన గడ్డపై వెలసిన శ్రీ సుధీంద్ర తీర్థుల ఆరాధన మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం శ్రీ సుధీంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు పురస్కరించుకుని, పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ సుధీంద్ర తీర్థుల బృందావనాన్నికి
విశేష పంచామృతాభిషేకం, పుష్పార్చన, ఫల పుష్పాభి శేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం శ్రీ బృందావనాన్నికి హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా శ్రీ సుధీంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతి భక్తులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## కర్నూలు నగరం ? అభివృద్ధికి కృషి చేస్తా

**– కెపిఎస్ వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష**



కర్నూలు స్పోర్ట్స్ , మార్చి 27 (శ్రీచక్ర) :
కర్నూలు నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష అన్నారు. బుధవారం కర్నూలు ఎమ్మెల్యే స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయనున్న ఆయన నగరంలోని పెద్ద మార్కెట్ ప్రాంతాల్లోని షాపులు, దుకాణాల వద్ద ఎన్నికల ప్రచారంను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో నేతలు చేసిన వాగ్దానాలు మరిచారాని అన్నారు. ఈ సారి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కెపిఎస్ పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థిని బలిచేస్తున్నారు

**– కర్నూల్ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్**



కర్నూలు, మార్చి 27(శ్రీచక్ర): రానున్న ఎన్నికల్లో తనపై బరిలో నిలుస్తున్న వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్‌ను అనవసరంగా బలి చేస్తున్నారని కర్నూల్ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. బుధవారం కొత్తపేటలోని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టీజీ భరత్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. చంద్రబాబు కర్నూలు జిల్లాకు ఉర్దూ యూనివర్సిటీని ప్రకటించి పనులు ప్రారంభించినా.. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం దానిని ముందుకు తీసుకువెళ్లలేదని మండిపడ్డారు. అంతేకాకుండా ముస్లింల కోసం తమ ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫాను ఇప్పుడు ఇవ్వడం లేదని, దుల్హాన్ పథకానికి నిబంధనలు పెట్టి ముస్లింలకు అందకుండా చేశారని అన్నారు. కర్నూల్‌లో కేవలం కుల మత రాజకీయాలు చేయాలని ఉద్దేశంతోనే డాక్టర్ ఇస్మాయిల్ అల్లుడైన రిటైర్డ్ ఐఏఎస్ ఇంతియాజ్‌ను బరిలో నిలిపారని చెప్పారు. తన తండ్రి టీజీ వెంకటేశ్‌కు డాక్టర్ ఇస్మాయిల్‌కు ఎంతో మంచి అనుబంధం ఉందని.. వీరిద్దరిని రామ్ రహీమ్ అని కర్నూల్ ప్రజలు పిలుచుకుంటారని అన్నారు. ఏదేమైనా ముస్లింలు అందరూ ఆలోచించి ప్రజలకు మంచి చేసే నన్ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని భరత్ కోరారు. అంతకుముందు టి.జి భరత్.. అల్మాస్ మసీదులో ముస్లిం సోదరులతో రోజా ఉపవాసాలు విరమింపజేసి పండ్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో జావిద్, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్కీ టూ గోపి, రెహమాన్, ఇంతియాజ్, మాజార్, ఇమ్రాన్, హరి, నాసిర్, మాబాషా, మయుమ్ తదితరులు పాల్గొన్నారు.

# తిక్కారెడ్డి దారి ఎటూ...!

- టీడీపీ బీ ఫామ్ సాదించ గలరా..
- లేక సొంత గూటికే వెళుతారా..
- టీడీపీ అధిష్టానం టికెట్ కేటాయించిన వారికే మా
- మద్దతు అంటున్న నేతలు
- ఇప్పటికే చేజారుతున్న నాయకులు, బీసీలు
- నియోజకవర్గంలో పట్టు కోల్పోతున్న వైనం..





మంత్రాలయం, మార్చి 27,(శ్రీచక్ర) :మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి దారి ఎటో.. తెలియని అయోమయం పరిస్థితి ఏర్పడిన వైనం. 2009లో నూతనంగా ఏర్పడిన మంత్రాలయం నియోజకవర్గం సమయంలో, కోసిగి మండలంకు చెందిన కాంగ్రెసు అభ్యర్థి దళవాయి రామయ్యకు తిక్కారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతుగా నిలిచారు. తరువాత 2014 లో కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీ లోకి చేరి, టీడీపీ టికెట్ పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అలాగే 2019 లో కూడా టీడీపీ టికెట్ పై పోటీ చేసి రెండవ సారి కూడా ఓటమి పాలయ్యారు. 2024లో నైనా టీడీపీ టికెట్ సాధించి ఎలాగైనా గెలుపు సాధించాలనే తరుణంలో పార్టీ టిక్కెట్ బీసీలకు కేటాయించడంతో తిక్కారెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యారు. దాదాపు 15 ఏళ్లు గా టీడీపీలో యనలేని సేవలు చేశానని టికెట్ కచ్చితంగా వస్తుందని ధీమా తో ఉన్న తిక్కారెడ్డి కి అధిష్టానం మొండి చేయి చూపింది. అయినా మంత్రాలయం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం మంత్రాలయం మండల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ కచ్చితంగా టికెట్ సాధిస్తాననే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే నియోజకవర్గంలోని కొందరు టీడీపీ నాయకులు, బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు అధిష్టానం టికెట్ ఎవరికి కేటాయిస్తే వారికే మా మద్దతు



అంటూ కొంతమంది నాయకులు టీడీపీ అధిష్టానం టికెట్ కేటాయించిన మాధవరం రాఘవేంద్ర రెడ్డి కి మద్దతు గా నిలిచారు. ఎటూ తేల్చుకోలేని స్థితిలో తిక్కారెడ్డి ఉన్నట్లు ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. టికెట్ దక్కక పోతే సొంత గూటికి వెళ్లే అవకాశం ఏమైన ఉందా అని నియోజకవర్గంలోని ప్రజలు, కార్యకర్తల్లో గుస గుస లు మొదలయ్యాయి. కౌతాళం, కోసిగి మండలాల్లో ప్రచారం కూడా చేపడుతున్నా.. ఒక వైపు కొందరు నాయకులు, కార్యకర్తలు చేజారుతున్నారని వినికిడి.మరి పాలకుర్తి తిక్కారెడ్డి అధిష్టానంతో చర్చించి టీడీపీ బీ ఫామ్ తెచ్చుకో గలరా.. లేక ఇండిపెండెంట్ అభ్యర్థి గా బరిలోకి దిగుతున్నారా.. లేక సొంత గూటికి వెళ్లే అవకాశాలు ఏమైనా ఉన్నాయా.. అని నియోజకవర్గంలోని ప్రజలు కార్యకర్తలు చర్చలు కొనసాగుతున్నాయి. అంతవరకు వేచి చూడాల్సిందే మరీ..

తెలుగు దేశం

## హామీలు అమలుచేయని వైసీపీని సాగనంపాలి

**కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**




కర్నూలు, మార్చి 27(శ్రీచక్ర): ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఐదేళ్లలో అమలుచేయని వైసీపీని ఈ ఎన్నికల్లో సాగనంపాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో టి.జి భరత్ విలేఖరులతో మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఐదేళ్లయినా పూర్తి స్థాయిలో అమలుచేయలేదని మండిపడ్డారు. పైగా పేదల కోసం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఎన్నో మంచి సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమన్నారు. రూ.5కే అన్నం పెట్టే అన్న క్యాంటిన్లు కొనసాగించలేదని, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక ఇవ్వకుండా పేదల ఇళ్లల్లో సంతోషం లేకుండా చేశారన్నారు. నిబంధనలు పెట్టి పేద ముస్లింలకు దుల్హాన్ పథకం అందకుండా చేశారని చెప్పారు. మద్య నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక చేయకుండా నాసిరకం మద్యం అమ్మడం వల్ల ప్రజల ఆరోగ్యాలు నాశనం చేశారన్నారు. కరెంటు రేట్లు తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక రేట్లు పెంచి పేదలపై భారం మోపారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానని చెప్పి మాటతప్పారన్నారు. ఇక తమ ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను ఈ ఐదేళ్లలో లబ్ధిదారులకు అందజేయ లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రజలు ఇబ్బందులు పడ్డారే తప్ప సంతోషంగా లేరన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 85 శాతం అమలు చేయకుండా మాటతప్పిన వైసీపీని ఈ ఎన్నికల్లో సాగనంపాల్సిన అవసరం ఉందని భరత్ చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి సరైన న్యాయం జరుగుతుం దన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి భవన నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఈ ఐదేళ్లు ఎదురుచూసిన యువతీ,యువకులకు తమ ప్రభుత్వంలో న్యాయం చేస్తామన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలివస్తారని చెప్పారు.

## అభివృద్ధి చేసే వాళ్లను గెలిపించండి

**- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**
**-రోజాలో టి.జి భరత్ భరోసా యాత్ర**
**-పాల్గొన్న ఎంపీ అభ్యర్థి నాగరాజు**



కర్నూలు, మార్చి 27(శ్రీచక్ర): కర్నూలును అభివృద్ధి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన తనను గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారం రాత్రి నగరంలోని 48వ వార్డు రోజా ప్రాంతంలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కులం, మతం చూడకుండా ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తున్న తమ కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో దీవించాలని భరత్ కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ 6 పథకాల వల్ల అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి అందుతాయన్నారు. దీంతో పాటు కర్నూలులో ఉన్న స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అధ్యయనం చేసి 6 గ్యారెంటీలు రూపొందించినట్లు చెప్పారు.


తాను గెలిచిన తర్వాత ఐదేళ్లలో ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు 20 ఏళ్ల భవిష్యత్తు అందించేలా పనిచేస్తానని భరత్ తెలిపారు. కర్నూల్లోని అన్ని వార్డుల్లో సమస్యలు ఉన్నాయని.. తాను గెలిచాక వీటన్నింటినీ పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు మన్సూర్ ఆలీఖాన్, దేవా, శ్యామ్, కార్పొరేటర్ పరమేష్, భాస్కర్, సౌభాగ్యమ్మ, రఫిక్, తదితర ముఖ్య నాయకులు, బూత్ ఇంఛార్జీలు, పాల్గొన్నారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 2.30 కోట్లు



మంత్రాలయం, మార్చి 27,(శ్రీచక్ర) :మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మార్చి నెలసరి హుండీ ఆదాయం రూ. 2,30,26,480లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. 81 గ్రాముల బంగారం, 848 గ్రాముల వెండిని భక్తులు హుండీలో సమర్పించుకున్నట్లు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు వెళ్ళడించారు.

## మహిళా జైలు తనిఖీ




కర్నూలు, మార్చి 27(శ్రీ చక్ర): కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు బుధవారం కర్నూల్ మహిళా జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకట నాగ శ్రీనివాసరావు ఖైదీలను అడిగి కేసుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారు ఉచిత న్యాయ సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఖైదీలకు అందుతున్న
సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదు లను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలపై జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులను ఖైదీల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది బద్దల లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రుడికే జై కొట్టన నరవ

## ఇండిపెండెంట్ గా పోటి చేసే తిక్కారెడ్డి వైసీపీ కోవర్ట్ అని మండిపాటు

పెద్దకడబూరు, మార్చి 27 (శ్రీచక్ర) : మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన టీడీపీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు గ్రామంలోని నరవ ఫాంహౌస్ నందు టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పరిచయ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి నరవ రమాకాంతరెడ్డి అనుచరులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాఘవేంద్రరెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు ఖరారు చేశారని, చంద్రబాబు నిర్ణయానికే పెద్దకడబూరు మండల టీడీపీ పార్టీ టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే రాఘవేంద్రరెడ్డి వైసీపీ కోవర్ట్ అని టీడీపీ ఇన్ చార్జ్ తిక్కారెడ్డి ఆరోపిస్తూ టికెట్ రాలేదనే ఆక్రోశంలో చంద్రబాబుపై దుమ్మెత్తి పోయడాన్ని నరవ ఖండించారు. అలాగే చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని బాలనాగిరెడ్డి విజయానికి బాటలు వేసే తిక్కారెడ్డే వైసీపీ కోవర్ట్ అని ఎద్దేవా చేశారు. మంత్రాలయం నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి మొదటిసారి బీసీగా ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొన్న రాఘవేంద్రరెడ్డి విజయానికి ప్రతి



కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పెద్దకడబూరు మండలం నుండి రాఘవేంద్రరెడ్డికి అత్యధిక మెజారిటీ ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని నరవ జోష్యం చెప్పారు.

కుటుంబ పాలనకు చరమ గీతం పాడండి

మంత్రాలయం నియోజకవర్గంలో రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ పాలనకు వచ్చే ఎన్నికల్లో చరమ గీతం పాడాలని మంత్రాలయం టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులు పంచుకొని దోచుకుంటున్నారని విమర్శించారు. కుటుంబ పాలనకు బుద్ధి చెప్పడానికి మీ కుటుంబంలో ఒకరైన తనను ఎమ్మెల్యేగా దీవించాలని కోరారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే



మీకు సేవకునిగా పని చేస్తానని హామీ ఇచ్చారు.

వైసీపీ నుండి టీడీపీలో చేరిక

పెద్దకడబూరు మండలం నౌలేకల్ గ్రామంలో వైసీపీ కార్యకర్తలు మానప్ప, రాజు ఆధ్వర్యంలో 10 మంది కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముత్తాజ్ బేగం, ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ, టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, ఏసేపు, బాబురావు, మల్లికార్జున, హనుమంతరెడ్డి, విజయ్ కుమార్, మీ సేవ ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, తలారి అంజీ, చిన్నకడబూరు నరసన్న, జనసేన పార్టీ నాయకులు గణేష్, సుభాన్, మహదేవ, అనుమేష్, గోపాల్, అబ్రహం, రామకృష్ణ, నరసన్న, రామచంద్ర, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చించడం అమానుషం

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 27, (శ్రీచక్ర): ఫ్లెక్సీలు చించడం అమానుషమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రొద్దుటూరు లో ఏర్పాటు చేసిన పలు ఫ్లెక్సీలు చింపిన సందర్భంగా మాట్లాడుతూ టిడిపి వారు తమ సభకు అడ్డుపడాలనే దురుద్దేశంతోనే ఇలా చేశారని, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డికి ఈ సంఘటన తెలిసి జరిగిందో, లేదో తమకు తెలియదని కేవలం సీఎం ప్రోగ్రామ్ పై బాధ తోనే ఇటువంటి చర్యలు చేశారని విమర్శించారు. మరోవైపు వరదరాజులరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు తమ నాయకులు, కార్యకర్తలను బెదిరిస్తూ ఏజెంట్లుగా కూర్చోరాదని తెలపడం సరి కాదన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### ప్రశాంతత ప్రొద్దుటూరు కావాలంటే

## టిడిపి అధికారంలోకి రావాలి



ప్రొద్దుటూరు, మార్చి 27, (శ్రీచక్ర): ప్రశాంతత ప్రొద్దుటూరు కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణా కార్యదర్శి సి.యం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక అన్నక్యాంటిన్ ప్రాంగణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్థానిక శాంతిభద్రతలు గత 5 సంవత్సరాలలో స్థానిక ఎమ్మెల్యే చేసిన అరాచకపాలనపై ప్రసంగించి ప్రశాంతత ప్రొద్దుటూరుకు అందరు సహకరించి తెలుగుదేశంపార్టీని గెలిపించుకొని రాష్ట్రానికి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. సభలో ముఖ్యఅథితిగా పులివెందుల అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, రాష్ట్ర నాయకులు వియస్ ముక్తియార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కౌన్సిలర్ మునీర్, నాయకులు ఖలీల్, నల్లబోతుల నాగరాజు, చెన్నయ్య, కాకుమాని ఆనంద్, గంజికుంట అంజి, తాటి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి వెల్లాల భాస్కర్, మహిళా నాయకురాలు నూర్జహాన్, కోటా శ్రీదేవి, జనసేన నాయకులు జిలాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సుజనాను మర్యాదపూర్వకంగా కలిసిన బుద్ధ, దారపనేని



పామూరు మార్చి 27 శ్రీ చక్ర. విజయవాడ పశ్చిమ టి డిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అసెంబ్లీ అభ్యర్థి వై సుజనా చౌదరిని ఆయన క్యాంపు కార్యాల యంలో బుధవారం ఉత్తరాంధ్ర జిల్లాల టిడిపి కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సుజనా చౌదరిని దుశ్యాలవతో సన్మానించి అభినందనలు తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో చౌదరి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని రాష్ట్రంలో జగన్ రెడ్డి సైకో పాలనను అంతం చేసేందుకు ప్రజలు సంసిద్ధమైనారని టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం తథ్యం అని బుద్ధ వెంకన్న, దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిసిన దారపనేని.



పామూరు మార్చి 27 శ్రీ చక్ర విజయవాడ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శ్రీనాథ్ (చిన్ని) ని మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కేశినేని చిన్నికు దుశ్యాలవతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ ప్రజల్లో మార్పు మొదలైందని జగన్ రెడ్డి సైకో ప్రజా వ్యతిరేక విధానాలకు, పరిపాలనకు ప్రజలు విసిగిపోయారని రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం తధ్యమని, రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా రాష్ట్రంలో డ్రగ్స్ కు యువతను బలి చేస్తున్నారని దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని ఆనవాళ్లు ఆంధ్ర రాష్ట్రంలో దొరుకుతున్నాయని రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డి పాలన తో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందని రాజధాని లేని రాష్ట్రంగా దేశంలో ఉండిపోయిందని కేశినేని శ్రీనాథ్ (చిన్ని) ఆవేదన వ్యక్తం చేశారు.

## అధికారులతో సమీక్ష సమావేశం



యర్రగొండపాలెం మార్చి 27(శ్రీచక్ర ):ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ లతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అధికారులు విధులు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

## జగంజివారి పల్లి పంచాయతీలో వైసీపీకి భారీ షాక్




యర్రగొండపాలెం మార్చి 27(శ్రీచక్ర ):యర్రగొండపాలెం మండలం గంజి వారిపల్లి గ్రామ పంచాయతీ యస్సి పాలెంనుండి 10కుటుంబాలు ,శాంతి నగర్, గాంధీ నగర్, దద్దణాల గ్రామాల నుండి 20కుటుంబాలు మొత్తంగా 30 వైసీపీ కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టీడీపీలో చేరారు, వారికి ఏరిక్షన్ బాబు కండువాలు వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు టీడీపీ లో తగిన గౌరవం, గుర్తింపు కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, చిట్యాల వెంగల్ రెడ్డి,గంజి రమణారెడ్డి, గంజి శ్రీనివాసరెడ్డి,కొక్కెర వెంకటనారాయణ వెంకటేశ్వర్లు, చంటి,బుచ్చయ్య ఇమ్మానుయేలు, ఆనంద్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకు వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలు

- ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 27, (శ్రీచక్ర): టిడిపి పార్టీ నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్నారని ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వైఎంఆర్ కాలనీలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డిని కేవలం ఆర్థిక లావాదేవీల వారికోసం వరదరాజులరెడ్డి, ఆయన కుమారుడు కొండారెడ్డిలు మోసగించారని, ఒక ప్రాంతంలోకి రప్పించి నిర్బంధించి దాడి చేశారని గుర్తు చేశారు. ముక్తియార్ తమ పార్టీ సపోర్టుతో మున్సిపల్ చైర్మన్ కావాల్సిన వ్యక్తిని వరదరాజు రెడ్డి అడ్డుకున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ఆ సమయంలో ఆసంరామిరెడ్డిని మెజార్టీ సభ్యులు లేనప్పటికీ చైర్మన్ చేసుకున్నాడని ఆరోజు ముక్తియార్ చెప్పాలేదా అని ప్రశ్నించారు. సురేష్ నాయుడు పంచాయతీకి ఎక్కువ మండలానికి తక్కువ అని ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నాయుడు వాల్ల పెత్తనమేమిటి అని వరద మాట్లాడారని వివరించారు. వారి ప్రక్కన రాక్షసులను పెట్టుకొని రాచమల్లు రాక్షసి పాలన అంతమందించడానికి అనడం అవివేకమన్నారు. వ్యక్తిగతమైన రాజకీయ ప్రయోజనాల కోసం నలుగురు కలిశారని విమర్శించారు. గతంలో తనను అంతమొందించడానికి భౌతికంగా తనపై దాడులు చేయించారని అన్నారు. ప్రజలు వీరికి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

## పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటాలి



యర్రగొండపాలెం మార్చి 27(శ్రీచక్ర ):పదో తరగతి పరీక్ష ల్లో సత్తా చాటాలని జీసీడీవో ప్రమోద అన్నారు. మంగళవారం యర్ర గొ ండపాలెం లోని కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆమె సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు కీలకమైనవన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పరీక్షలు రాయాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటాలన్నారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీలోకి వలసల జోరు...



యర్రగొండపాలెం మార్చి 27(శ్రీచక్ర ): యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లల చేరువు మండలం ఆర్. ఉమ్మడివరం గ్రామానికి చెందిన కందుకూరి ఏసుదాసు, ఐటీవరం గ్రామ పంచాయితీ లోని నిలువురాళ్ల కాలనీ కి చెందిన వంకాయలపాటి మంత్రయ్య,పార్టీ కండువా కప్పి వైసీలోకి ఆహ్వానించిన యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి చంద్రశేఖర్.ఈ కార్యక్రమం లో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## యర్రగొండపాలెంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతు



యర్రగొండపాలెం మార్చి 27(శ్రీచక్ర ): అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. బుధవారం యర్రగొండపాలెంలో సిఐ రాములు నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజుస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వెంగళ శెట్టి వారి వివాహ వేడుకలు

పాల్గొన్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



ఉదయగిరి/ సీతారాంపురం మార్చి 27 (శ్రీ చక్ర) ఉదయగిరి నియోజకవర్గం లోని సీతారాంపురం మండలం సంఘసాని పల్లె గ్రామంలో వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు చంద్రమ్మ దంపతుల కుమారుడు వెంగళ శెట్టి శ్రీనివాస్ వివాహ వేడుకలకు ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ హాజరై మంగళ స్థానం వేడుకలో పాల్గొని పెళ్లి కుమారుడు శ్రీనివాస్ ను ఆశ్వీర దించారు. అలాగే పెళ్లి వేడుకలకు హాజరైన బంధువులను పేరుపేరున పలకరించిన కాకర్ల సురేష్ అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరించారు. స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల వెంకట సుబ్బానాయుడు, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, సీతారాంపురం మండల నాయకులు స్థానిక నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా గళం సభను విజయవంతం చేయండి

నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు



ఉదయగిరి మ్చా 27 (శ్రీ చక్ర)ఉదయగిరి నియోజక వర్గంలో వింజమూరు మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉదయగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు కోరారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ మార్చి 29వ తారీఖున ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో ప్రధాన పట్టణంలో రోడ్ షో బహిరంగ సభ లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మొట్టమొదటి సారిగా ఎన్నికల శంఖారావం లో భాగంగా ప్రజాగళం యాత్ర ద్వారా నియోజకవర్గం లో రోడ్ షో బహిరంగ సభ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి

వర్యులు నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో అడుగుపెడు తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నందమూరి అభిమానులు నారా అభిమానులు నియోజకవర్గ, జిల్లా వివిధ హోదాల్లో పనిచేస్తున్న అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎం ఎం కొండయ్య



చీరాల మార్చి 27 (శ్రీ చక్ర) చీరాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎం ఎం కొండయ్య బుధవారం దేవి నూతల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ...ఈ నాలుగు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో గాని చీరాల నియోజకవర్గంలో గాని అభివృద్ధికి నోచుకోని ప్రజలందరూ కూడా ముక్తకంఠంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధమయ్యారన్నారు.అలాగే భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ అనే సూపర్ సిక్స్ పథకాల ద్వారా మేము ప్రజల్లోకి వెల్లుతున్నామన్నారు.బడుగు బలహీనవర్గాల ఆలోచనలు అన్నింటిని జగన్మోహన్ రెడ్డి సమాధి కట్టారన్నారు.అలాగే బీసీ డిక్లరేషన్ ప్రవేశపెట్టామన్నారు. బీసీలు ఏ విధంగా అయితే ఇబ్బంది పడుతున్నారో ఆయా వర్గాలను ఏ రకంగానూ ఆదుకోవాలో వాటి మీద కూడా మాట్లాడుతామన్నారు.ఒక రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేసినటువంటి జగన్మోహన్ రెడ్డిని ఎండగడతానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా ముందుకు వచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీకి జరిగినటువంటి అన్యాయం కార్యకర్తల పై జరిగినటువంటి దాడులు ముఖ్యంగా బలహీన వర్గాల వారిపై జరిగినటువంటి దాడులను ఖండిస్తూ ఈ ప్రభుత్వాన్ని ఎండగడతానికి మేమందరం సిద్ధంగా ఉన్నామన్నారు.బటన్ నొక్కడం కార్యక్రమాల ద్వారా మద్యపాన నిషేధం గాని కరెంటు రేట్లు 8 సార్లు పెంచటం అయితేనేమి ఆర్టీసీ చార్జీలు పెంచడం ద్వారా గాని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక ప్రాంతాల్లో ఆస్తులు అన్నింటిని అమ్ముకున్నాడన్నారు.దాదాపు 13 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల మీద పెను భారం వేసినటువంటి ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో సంక్షేమాభివృద్ధికి రూ.14 కోట్లు అందచేశాం

రానున్న రోజుల్లో ప్రజలు తెలిపిన ప్రతి అభివృద్ధిని పూర్తి చేస్తా

ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం





సంగం. మార్చ్ 27 (.శ్రీ చక్ర. )ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ ఐదేళ్లు పాలన సాగించారని, రానున్న ఎన్నికల్లో తమను మళ్లీ ఆశీర్వదిస్తే మరింత సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు అందచేసేలా పాలన సాగిస్తారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం సంగం మండలం దువ్వూరు పంచాయతీలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటిని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి పలుకగా మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో మాట్లాడుతూ విజయీభవయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని అన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి, సం6మ కార్యక్రమాలను నిర్వహించామని, ప్రతి కుటుంబానికి మేలు చేసి చూపించామన్నారు.మీ కుటుంబానికి మంచి జరిగిందా లేదా అని ఆలోచన చేసి, సంక్షేమం జరిగి ఉంటేనే మాకు ఓటేయ్యాలంటూ కోరుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి అని, 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీయం జగన్ మోహన్ రెడ్డి అమలు చేశారన్నారు. ఒక్క దువ్వూరు పంచాయతీలో గడిచిన ఐదేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీల ద్వారా 3037 మంది లబ్దిదారులకు రూ.14.06 కోట్లు అందచేయడం జరిగిందని వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా 17 పనులకు గాను రూ.40లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. జగన్న లే అవుట్ ద్వారా 20 మంది లబ్దిదారులకు, స్వంత స్థలం కలిగిన 24 మందికి ఆర్థిక సహాయం అందచేడం జరిగిందని అన్నారు. గ్రామస్తులు కోరిన మేరకు రానున్న రోజుల్లో రూ.5లక్షలతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే విధంగా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని, మిగిలి ఉన్న సిమెంటు, గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. చెలిక కాలువ రివిట్ మెంట్ నిర్మాణం చేపట్టాలని ప్రజాప్రతినిధులు, నాయకులు మా దృష్టికి తీసుకొచ్చారని, దాని నిర్మాణం కూడా పూర్తి చేస్తామని హామి ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. రఘునాథరెడ్డి. జడ్పిటిసి సభ్యులు రావుల

లక్ష్మి.మండల పార్టీ కన్వీనర్పొలం శంకర్ రెడ్డి. సంఘం సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి.సిద్దిపురం వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రారెడ్డి. దువ్వూరు వైయస్సార్ పార్టీ నాయకులు మదన్ రెడ్డి.శ్రీధర్ రెడ్డి.గాంధీ జన సంఘం సర్పంచ్ చందన కుమార్. పెరమణా వైసిపి నాయకులు మహేశ్వరరెడ్డి.. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగళం యాత్రను విజయవంతం చేయండి

ఎన్నికల శంఖారావంతో వింజమూరు అదరాలి వైసిపి బెదరాలి టిడిపి గెలవాలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర



ఉదయగిరి/వింజమూరు మార్చి 27 (శ్రీ చక్ర)సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పలమనేరు నుండి ప్రజాగళం పేరుతో ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నారని అందులో భాగంగా రేపు 29వ తేదీ ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు పట్టణంలో ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను జిల్లా ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశీర్వదించాలని కోరుతూ శంఖారావాన్ని పూరించి రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కంకణ బద్ధులై వస్తున్నారని, ఈ శంఖారావంతో వింజమూరు అధరాలి వైసిపి బెదరాలి టిడిపి గెలవాలని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. వింజమూరు మండల కేంద్రం లోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్, రాబిన్ శర్మ టీం తో కలిసి వింజమూరు పట్టణంలోని, బంగ్లా సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ పంచాయతీ బస్టాండ్ పాత బస్టాండ్ సెంటర్లను పరిశీలించారు. అన్నిటికీ అనువైన స్థలం పంచాయతీ బస్టాండ్ గా నిర్ణయించి రోడ్ షో అనంతరం కాన్వాయ్ పైనుండి అక్కడే సభ నిర్వహించేందుకు పెద్దలందరితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్ణయించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన, రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని, వీరికి వత్తాసుగా పోలీస్ రెవిన్యూ మరియు ఇతర శాఖల అధికారులందరు నడుస్తున్నారని వచ్చేది ఉమ్మడి ప్రభుత్వం అని వీరందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇప్పటికైనా అధికారుల్లో మార్పు రావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం జనసేన బిజెపి కలిశాయని ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.అనంతరం నారా చంద్రబాబు నాయుడు ల్యాండ్ అయ్యేందుకు హెలిప్యాడ్ స్థలాన్ని రాఘవేంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో నిర్ణయించారు. ఆ స్థలాన్ని నాయకులందరూ వెళ్లి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ,మాజీ ఎంపీపీ శ్రీ కుర్తి రవీంద్రబాబు, కాకర్ల వెంకట్ , జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ,మాజీ ఏఎంసీ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు, కోడూరు నాగిరెడ్డి, షేక్ మహబూబ్ బాషా, నీలం పెరుమళ్ళ ఇతర ముఖ్య నేతలు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలంలో కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు



జీలుగుమిల్లి,మార్చి 27(శ్రీచక్ర) :జీలుగుమిలీ సీఐ టి . క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. బుదవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ నుంచి జీలుగుమిల్లి సీఐ టి .క్రాంతి కుమార్ ఎస్సై వి.చంద్రశేఖర్ కేంద్ర సాయుధ బలగాలతో జీలుగుమిల్లి గ్రామంలో ప్రధాన రహదారులు అలాగే కామయ్యపాలెం, అంకన్న గూడెం,రాచాన్నగుడెం పంచాయితీల్లో కవాతు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, నిర్భయంగా ఓటు వేయాలని సాయుధ బలగాలు ద్వారా ప్రజలకు భరోసా ఇచ్చేందుకు అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు రైతు పై బ్యారన్ డ్రైవర్ కత్తితో దాడి



జీలుగుమిల్లి, మార్చి 27(శ్రీచక్ర):
మండలం లోని పి.రాజవరం లో ఓ పొగాకు రైతు పై ఘర్షణ పడి బ్యారణ్ కాల్చే వ్యక్తి కత్తితో దాడికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన బోదా రాంబాబు తనకు సంబంధించిన పొగాకు బైరాన్ క్యూరింగ్ కి సంబంధించి కాంట్రాక్ట్ కూలి నీ నియమించగా,ఆ కూలి రాంబాబు కి సంబంధించి పనికి రాకపోవడం పై మందలించడంతో ఘర్షణ వాతావరణం నెలకొని పొగాకు కూరింగ్ డ్రైవర్ గా ఉన్న కూలి రైతు బోధ రాంబాబు పై బుధవారం రాత్రి కత్తి తో దాడికి పాల్పడగా ఆయనకు తీవ్ర గాయం అయ్యి రక్త స్రావం అవ్వడం తో స్థానిక జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.అలాగే మెరుగైన వైద్యం కోసం ఉన్నతాసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

## ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం విక్రయాలపై నిఘా ఉంటుంది

-వాకాడు సెబ్ సీఐ దేవర.శ్రీనివాసులు



కోట మార్చి 27 (శ్రీ చక్ర): ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం విక్రయాలపై నిఘా ఉంటుందని వాకాడు సెబ్ సీఐ దేవర.శ్రీనివాసులు అన్నారు.ఈ సందర్భంగా బుధవారం వాకాడు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ దేవర శ్రీనివాసులు మాట్లాడుతూ మద్యం,నాటుసారా, కోడిపందాలుపై ఉక్కు పాదం మోపడం జరుగుతుం దన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో,బెల్టుషాపులు, అక్రమంగా మద్యం తరలింపు,పల్లెల్లో నాటుసారా తయారీ విక్రయంపై ఉక్కుపాదం మోపి,చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల మద్యం,మనప్రాంతాలకు చేరకుండా గట్టి నిగా పెట్టడం జరిగిందన్నారు.సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంద న్నారు.అదేవిధంగా జనవరి 22 వ తేది బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు మద్యం పై దాడులు చేపట్టి 31 కేసులు నమోదుచేసి,మద్యం రికవరీ చేయడం జరిగింద న్నారు.పల్లెల్లోనిపజలు,మీప్రాంతాలలో మద్యం విక్రయాలు జరుగుతుంటే,సమాచారం ఇవ్వాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు సంబంధించిన వ్యక్తులను గుర్తిం చి,సమాచారం ఇచ్చి,పల్లెల్లో ప్రశాంతత వాతావరణాన్ని తీసుకురావడానికి సహకరించాలని తెలిపారు.

# ఎన్నికల నిబంధనలు సడలించాలి

- కరపత్రాల పంపిణీకి కూడా అనుమతులు తీసుకోవాలనే నిబంధనలు గతంలో ఎన్నడూ లేవు.
- ఇంటింటి ప్రచారానికి కూడా ఆనుమతి తీసుకోవాలనే నిబంధన సడలించాలి.
- కోరుచున్న ప్రధాన రాజకీయ పార్టీ నాయకులు
- తెదేపా తరపున పాల్గొన్న నెల్లూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చేజర్ల




నెల్లూరు బ్యూరో మార్చి 27 (శ్రీ చక్ర)జిల్లా ఎన్నికల అధికారి శ్రీ హరి నారాయణ అధ్యక్షతన బుధవారం నాడు నెల్లూరు లోని కలక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో, తెలుగుదేశం పార్టీ తరుపున పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి ఎన్నికల ప్రచారానికి కానీ, కార్యకర్తలు కరపత్రాల పంపిణీకి అనుమతి తీసుకోవాలనే నిబంధన తెచ్చారు.గత డిసెంబర్ లో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కూడా ఇటువంటి నిబంధనలు లేవు.ఈ నిబంధనలు వలన అన్ని రాజకీయ పార్టీలకు కూడా ఇబ్బందిగా ఉంటుంది.కావున వెంటనే ఈ నిబంధనలు సడలించాలి అని కోరారు. అదేవిధంగా సువిధ యాప్ లో ఉన్న సాంకేతిక సమస్యలను కూడా పరిష్కరించాలని అన్నారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ మీరు ఇచ్చిన సూచనలు అన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఐ టిడిపి అధ్యక్షులు షేక్ రసూల్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గం లో జనసేన జెండా ఎగరనుందా ?

### ఫుల్ జోష్ లో జనసైనికులు

### కీలకంగా మారిన టిడిపి ఓటు బ్యాంక్

### చిర్రి బాలరాజు విజయం తధ్యమా..










వేలేరుపాడు,మార్చి 27(శ్రీచక్ర):
సార్వత్రిక ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరనుందా అనే ప్రశ్నకు ఎగరనుంది అనే వాదనలు గట్టిగానే వినిపిస్తున్నాయి.జనసేన టిడిపి బిజెపి పార్టీలు కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీ చేయడంతో జనసేన విజయం నల్లేరుపై నడక అన్నట్లు తెలుస్తుంది.కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో జన సైనికులు ఫుల్ జోష్ లో ఉన్నారు.పోలవరం అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకొని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇవ్వాలని జనసైనికులు తహతహలాడుతున్నారు.పోలవరం నియోజకవర్గంలో టిడిపి ఓటు బ్యాంకు చాలా పటిష్టంగా ఉంది.టిడిపి తమ ఓటు బ్యాంకును జనసేనకు మరల్చినట్లయితే చిర్రి బాలరాజు విజయం తథ్యం.పోలవరం నియోజకవర్గంలో ప్రధానంగా పోలవరం నిర్వాసితుల గోడు వర్ణనాతీతం.దశాబ్దాలు గడుస్తున్న నిర్వాసితుల గోడు పట్టించుకునే నాధుడే కరువైనడని నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారు.యువకుడు, ఉత్సాహవంతుడు అయిన చిర్రి బాలరాజు ను పోలవరం ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే తమ సమస్యల పై గట్టిగా పోరాటం చేస్తారనే విశ్వాసంలో నిర్వాసితులు ఉన్నారు.గతంలో సైతం చిర్రి బాలరాజు పోలవరం నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.జనసేన తోనే పోలవరం నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావిస్తున్నట్లు జన సైనికులు చెబుతున్నారు.కొత్త ప్రభుత్వం రావాలి,పాలన మారాలి అని ప్రజలు కోరుకుంటున్నారని జన సైనికులు అంటున్నారు.టిడిపి, బిజెపి,జనసేన నాయకులు తారతమ్యాలు పక్కనపెట్టి ఐక్యంగా ఈ ఎన్నికల్లో ప్రచారం చేస్తే జనసేన పార్టీ విజయం తధ్యమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.పోలవరం నియోజకవర్గంలో పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం,టి నరసాపురం,జీలుగుమిల్లి, కుకునూరు,వేలేరుపాడు మండలాల లోని ప్రజలు ఈ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి అయిన చిర్రి బాలరాజును గెలిపించుకోవాలని చూస్తున్నారని జనసైనికులు చెబుతున్నారు.పోలవరం నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరనుందని జనసైనికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోలవరం నియోజకవర్గంలో ప్రజల తీర్పు ఏంటో వేచి చూడాల్సి ఉంది.

# అభిమానులను సేవా రంగం వైపు నడిపించిన ఘనత మెగా కుటుంబానిదే



గూడూరు రూరల్ మార్చి 27 (శ్రీ చక్ర): సినీ అభిమానులను సేవా రంగం వైపు నడిపించిన ఘనత మెగా కుటుంబా నిదేనని అఖిల భారత చిరంజీవి యువత సభ్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భ ంగా అఖిల భారత చిరంజీవి యువత, మెగా బ్రదర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయిరామ్ చారిటీస్ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేసి, వృద్ధులకు బ్రెడ్, పండ్లుతో పాటు స్టీల్ గిన్నెలు అందచేసి రామ్ చరణ్ కు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి సేవా కార్యక్ర మాలను చేస్తున్న అభిమానులను అభినందించారు. చిరంజీవికి తగ్గ తనయుడిగా రామ్ చరణ్ సినీరంగంలో పేరు తెచ్చుకున్నారని, మెగా ఫ్యామిలీకి అండగా ఉంటూ గత 30ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు ఇంద్రవర్ధన్, చంద్రనీల్, సాయి, మనోజ్, తిరుపాల్, పెంచ లయ్య, సనత్, శ్రీనాథ్ , అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### పాల్గొన్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



ఉదయగిరి/సీతారాంపురం మార్చి 27 (శ్రీ చక్ర)
అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో వేంచేసియున్న శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి ఆలయము నందు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ మహాగణపతి సిద్ధ మూర్తి నందీశ్వరుడు నాగదేవతలు నవగ్రహములు మొదలగు దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రియతమ నేత కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం శ్రీ జగద్మాత ఈశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకొని ఆలయ పండితులు చేత ప్రత్యేక పూజ నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించి ఆమె కృపకు పాత్రలు అయ్యారు. ఆలయ ప్రతిష్ట నిర్వాహణ అర్చకులు బ్రహ్మశ్రీ దొడ్డుజు సుబ్రహ్మణ్య చార్యులు శ్రీ కోడూరు శ్రీనివాసచార్యులు శ్రీ దొడ్డుజ గంగాధర ఆచార్యులు శ్రీ వేలూరు విష్ణువర్ధనాచార్యులు శ్రీ కురిసేటి విష్ణు ఆచార్యులు కాకర్ల సురేష్ ఆశీర్వాదాలు అందజేశారు.ఆలయ ధర్మకర్త శ్రీ కురిచేటి వెంకటేశ్వర్లు సీతారాంపురం మండల నాయకులు అయ్యవారిపల్లి గ్రామ పెద్దలు భక్త బృందం కాకర్ల సురేష్ ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాసులు తదితర మండల నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎన్నికల ప్రజాగళం సభను విజయవంతం - చేయండి



ఏఎస్ పేట .మార్చ్27.( శ్రీ చక్ర)
అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఏఎస్ పేట లో గురువారం సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించనున్న టిడిపి ప్రజాగళం సభను విజయవంతం చేయాలని ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయకులు నంది వివేకానంద రెడ్డి అల్లంపాటి మాధవ రెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి షేక్ ఖాజామియా షేక్ ఖాదర్ భాషా కోరారు ఈ సభకు తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు తొలుత మండల కేంద్రమైన ఏఎస్పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ బాబా దొరసానమ్మల (అమ్మజన్) వారి దర్గాను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా వెళ్లి ఏ.ఎస్ పేటలోని ఠాగూర్ స్కూల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో పాల్గొంటారుకావున ఈ కార్యక్రమనికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల టిడిపి నేతలు గురువారం సాయంత్రం జరిగే ప్రజాగళంసభ ఏర్పాట్లను పరిశీలించారు

## చనిపోయిన పెయింటర్ విజయ్ కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం



రాజమహేంద్ర వరం ( శ్రీ చక్ర)కోనసీమ జిల్లా రాయ వరం చెందిన విజయకుమార్ (30) పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీధి వంచించడం వలన పెయింటింగ్ పనిచేస్తుండగా ప్రమాదశాస్తు గోడ మీద నుండి పడి మృతి చెందారు. అతనికి చిన్న పిల్లలు ఇద్దరు ఈ విచారకరమైన సంగతి తెలుసుకొని స్థానికంగా రాయవరంలో ఉన్న లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తాతపూడి నాని బాబు చనిపోయిన విజయ్ కుమార్ భార్య వినీలా కు పదివేల రూపాయలు వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సాంసంన్ రాజు సిహెచ్ భాస్కర్ పాల్ పి రాజు ఎం రత్నం టి పీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మోడీ ధృతరాష్ట్ర కౌగిలి రాజకీయాలు !

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందా అన్న అనుమానాలు చాలామందికి ఉన్నాయి. ఎందుకంటే ఎపిలో, తెలంగాణలో ఏదో కేసుల్లో అందరినీ ఇరికించి ఏడ్పించినవారే. రేవంత్ రెడ్డిని కేసులో ఇరికించిన కెసిఆర్‌కు భంగపాటు తప్పలేదు. అలాగే జగన్ కూడా టిడిపి వారిని అరెస్ట్ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపారు. ఈ క్రమంలో రాజకీయాల ను పరిశీలిస్తే కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు సహించరని గుర్తించాలి. అక్రమాలు లేదా అన్యాయాలు జరిగితే అన్ని కేసులను ఒకే తరహాలో చూసి, వాటిపై చర్య తీసుకోవాలి. కేజ్రీవాల్ అరెస్ట్, కవితల అరెస్ట్ మోడీ ప్రభుత్వానికి సాధారణంగానే కనిపించవచ్చు. కానీ ఇంతకన్నా ఘోరంగా ఉన్నాయనుకుంటున్న కేసుల్లో ఇడి రంగంలోకి దిగడం లేదు. ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్, అంతకుముందు చంద్రబాబుల అవినీతి విషయంలో పెద్దగా దర్యాప్తు సాగలేదు. అందుకే ప్రజలకు కేంద్రం దర్యాప్తులపై అనుమానాలు ఉన్నాయి. తెలంగాణలో మోదీ పర్యటించిన రోజే కేసీఆర్ కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కేసులో అరెస్టు చేశారు. సరిగ్గా వారం రోజులకు ప్రధాని భూటాన్‌లో ఉన్నప్పుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. కవిత అరెస్టుతో కేసీఆర్ ఆత్మరక్షణలో పడిపోయారు. ఇది కెసిఆర్ ఊహించివుండడు. ఇక కేజ్రీవాల్ అరెస్టు వల్ల వచ్చే రాజకీయ పర్యవసానాలను ఎదుర్కోవడానికి కూడా బిజెపి సిద్ధమై ఉండే వుంటుంది. అందుకే ఈ ఇద్దరి అరెస్ట్‌ను ప్రజలు పెద్దగా స్పందించడం లేదు. ఎందుకంటే ఇంతకన్నా ఎక్కువగా అక్రమాలు, అన్యాయాలు చేసిన వారిని వదిలి పిచ్చుకలపై పడ్డారన్న భావన ప్రజల్లో ఇప్పుడిప్పుడే చర్చ సాగుతోంది. అందువల్ల అవినీతికి సంబంధించిన ఎలాంటి కేసులైనా వదలకుండా ముందుకు సాగితేనే బిజెపి నిజాయితీ గురించి సానుకూలంగా స్పందిస్తారు. ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆరవ దశలో మే 25న నిర్ణయించారు. అంటే కేజ్రీవాల్ అరెస్టు జరిగిన రెండు నెలలకు ఢిల్లీలో ఎన్నికలు జరుగబోతున్నాయన్నమాట. ఢిల్లీలో పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈ మాత్రం సమయం చాలునని నరేంద్రమోదీ అంచనావేసుకుని ఉంటారని అనిపిస్తోంది. ఢిల్లీలో గత ఎన్నికల్లో ఏడుకు ఏడుసీట్లు గెలిచిన బీజేపీ ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ చేతులు కలపడంతో కొంత ఎదురుగాలి తప్పదని భావించి ఉంటుంది. కేజ్రీవాల్‌ను అరెస్టుచేయడం ద్వారా ఆప్‌ను పూర్తిగా అణచివేయాలన్న లక్ష్యం మోడీలో కనిపిస్తోంది. అంతెందుకు మోడీ తన హయాంలో ప్రాంతీయ పార్టీలను దగ్గరకు తీసుకోవడం, వాటిని తుదముట్టించడం అన్న యత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో మోడీ వల్ల ప్రజలకు అంతా మంచే జరిగితే ప్రజలు వీటిని పెద్దగా పట్టించుకోరు. అలాకాకుండా తన రాజకీయ ఎదుగుదలకు అడ్డంగా ఉన్న పార్టీలను మట్టుబెట్టి, ప్రజలను కూడా ధరలు ఇతరత్రా జిఎస్టీ లాంటి పన్నులుతో దెబ్బ తీయాలని చూస్తే ప్రజలకు కూడా ఎక్కడో ఒకచోట గట్టిగా దెబ్బకొడతారని బిజెపి గుర్తిస్తే మంచిది. అందుకే కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత పరిశీలిస్తే ఢిల్లీ ఎన్నికల షెడ్యూలే కాదు, ఇతర రాష్ట్రాల్లోఎన్నికల తేదీలు కూడా బీజేపీ వ్యూహరచనకు అనుగుణంగా ఉన్నాయని గమనించవచ్చు. బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేని తమిళనాడు, కేరళ ఎన్నికలు మొదటి రెండు దశల్లోనే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. బీజేపీ తనకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికలను వివిధ దశల్లో చివరి వరకూ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కూ, బీజేపీకీ మధ్య ముఖాముఖి పోటీ జరిగితే బీజేపీదే పై చేయి అవుతుందని మోదీ భావనగా కనిపిస్తోంది. అందుకే ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తే కాంగ్రెస్ చచ్చిన పాము కనక దాని సంగతి తరవాత చూసుకో వచ్చన్న భావన ఉన్నట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒకే గాటన కట్టి విమర్శలు చేయడం వల్ల కూడా బిజెపికి పెద్దగాలాభం ఉండదు. ఇక్కడ కవితను అరెస్ట్ చేయడం వల్ల బిఆర్ఎస్÷-ను దెబ్బతీయడం జరగవచ్చు. కానీ అప్పుడే రేవంత్‌పై నిందలు వేస్తే మాత్రం ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని బిజెపి గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దూకుడును తట్టుకొని బీజేపీ ప్రభంజనం సృష్టించడం కూడా అంత సులువు కాదు. 17 సీట్లు గెలుస్తామని చెప్పడం అతిశయోక్తి కాక తప్పదు. మోదీ ఎంత బలవంతుడైనా స్థానిక నేతలు బలంగా లేకపోతే విజయం సాధించడం కష్టం. స్థానిక నాయకత్వం బలంగా లేకపోవడం కారణంగా తెలంగాణలో కనీసం 17మంది గట్టి నాయకులను తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీ నేతల్ని, వ్యాపారస్తుల్ని లాగి వారికి అప్పటికప్పుడే సీట్లు ఇవ్వడం చూస్తే దీనిని అర్థం చేసుకోవచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ బిజెపికి సొంతంగా బలం లేదు. అక్కడ పొత్తులో భాగంగా టిడిపి, జనసేన ఊపులో ఒకటి రెండు సీట్లు గెలిస్తే ఎక్కువే. ఆరు సీట్లకు పోటీ చేస్తున్న బీజేపీని తెలుగుదేశం గెలిపిస్తే తప్ప గట్టెక్కలేరు. కేరళలో కేంద్ర మంత్రులతో పోటీ చేయించినా ఖాతా తెరుస్తుందా అన్నది అనుమానమే. కర్ణాటకలో కూడా బీజేపీ గత ఎన్నికల్లో 28కి 26 సీట్లు గెలిచినా ఈసారి అన్నిసీట్లు గెలవడం సాధ్యపడదని ప్రచారం సాగుతోంది. అధికారం పోవడంతో మళ్లీ యడ్యూరప్పకు ప్రాధాన్యత పెంచారు. అలాగే గాలి జనార్దన్ రెడ్డి స్థాపించిన 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' పార్టీ వల్ల బీజేపీకి వచ్చిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయనను బీజేపీలో చేర్చుకోవల్సివచ్చింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను, ప్రత్యర్థులపై ఏజెన్సీలను ప్రయోగించడం వంటి చర్యల ద్వారా తమ పార్టీ బలం పెంచుకోగలమని బీజేపీ నేతలు అనుకుంటే అది పొరపాటు కాగలదు.

# ఈ ప్రభుత్వాన్ని ఎందుకు ఓడించాలి 85% హామీలు ఎగ్గొట్టినందుకు ఓడించాలి-మాజీ శాసన సభ్యులు

గూడూరు, మార్చి 27( శ్రీ చక్ర):
గూడూరు పట్టణం : మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పార్టి కార్యాలయం నందు మీడియాతో మాట్లాడుతూ మద్య నిషేదం చేసి ఓటు అడుగుతానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడు నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాల్ని నాశనం చేశారు లివర్, కిడ్నీలు చెడిపోయి 30 వేల మంది ప్రాణాలు పోయి వారి భార్యల మాంగల్యాలు మంటగలిపినందుకు ఈ ప్రభుత్వాన్ని ఓడించాలి కరెంటు రేట్లు పూర్తిగా తగ్గిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పారు కరెంటు రేట్లు 9 సార్లు పెంచి 64 వేల కోట్లు భారం మోపాడు కరెంటు కోతలతో ప్రజల్ని అల్లాడిస్తున్నారు
స్మార్ట్ మీటర్లు, మోటార్లకు మీటర్ల కొనుగోళ్లలో 15 వేల కోట్లు దోచుకున్నారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు మెగా డిఎస్సీని దగా డిఎస్సీ చేశార ప్రతి జనవరిలో జాబ్ క్యాలండర్ హామీకి విరుద్ధంగా జాబ్ లెస్ క్యాలెండర్. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెరీదా తెచ్చి ఉద్యోగాల విప్లవం తెస్తానన్న హామీపై మడమ తిప్పారు.కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు... నిరుద్యోగం పెంచారు.ఇసుక అక్రమ తరలింపు నివారిస్తాన్న హామీ తలక్రిందులు చేశారుఇసుక రేట్లు నాలుగు రెట్లు పెంచి 40 లక్షల మంది భవన నిర్మాణ



కార్మికుల ఉపాది దెబ్బ తీశారు.125 వృత్తులు, వ్యాపారాల్ని నీరుగార్చారు ఇసుక అక్రమల వ్యాపారంలో జగన్ రూ.50 వేల కోట్లు లూటీ చేశారు పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పారు.చంద్రన్న పాలనలో రూ. 76 ఉన్న పెట్రోల్, డీజిల్ రేట్లను 110 లకు పెంచారు. దేశంలో ఏపీ నెం.1 స్థానంలో ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు పదిచ్చి వంద దోచుకొంటున్నారు. డ్రైవర్కు రూ. 10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలిస్ జరిమానాలు, గ్రీన్ టాక్స్, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం చేస్తున్నారు.ఎన్ని లక్షలైనా అందర్ని చదివిస్తానన్న హామీపై మాట తప్పారు చంద్రన్న 16 లక్షల మందకి ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి 9 లక్షల మందికి కుదించాడు అంగన్ వాడీలకు తెలంగాణా కంటే రూ.1000 ఎక్కువ ఇస్తా

ామీపై మాట తప్పాడు రైతు భరోసా రూ.13,500 ఇస్తానని దాన్ని రూ.7,500 లకే కుదించాడు.కౌలు రైతులందరికీ వడ్డీ లేకుండే రూణాలిస్తామన్న హామీపై మాట తప్పాడు లీటరు పాలకు రూ.4 సబ్సిడీ ఇస్తానన్న హామీపై మాట తపాడు ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్న హామీపై మాట తప్పాడు పోలవరం నిర్వాశితులకు రూ.19 లక్షలు ఇస్తానన్న హామీపై మాట తప్పాడు.వాషింగ్టన్ లాంటి రాజధాని నిర్మిస్తానన్న హామీపై మాట తప్పారని అన్నారు మొత్తం మీద 823600 కోట్లు దోచేశారు కావున అందుకే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి ఉమ్మడి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడుతున్నారు అని అన్నారు.

# నేడు శ్రీ పార్వతి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠ

**మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ఘనంగా స్వామివారి శోభాయాత్ర**

**నేడు మహా అన్నదాన కార్యక్రమం**

చింతూరు,మార్చి27(శ్రీచక్ర):చింతూరు శబరి ఒడ్డున నూతనంగా శ్రీ పార్వతి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం జరిగింది.నేడు శ్రీపరివారప్రయుక్త శ్రీ పార్వతి విశ్వేశ్వర స్వామి వారి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠ,నూతన ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మంగళవారం,బుధవారం, గురువారం రోజులలో అర్చకులు కాళ్ళకూరి దుర్గాప్రసాద్ శర్మ,కలగ శ్రీనివాస అవధానులు శివలింగానికి, దేవతామూర్తుల విగ్రహాలకు మంత్రోచ్చారణల



మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ పూజలలో ప్రవ వెంకట సుబ్బారావు,కొల్లూరి రామారావు,నరెడ్ల పోశేశ్వరరావు దంపతులు కూర్చొని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.బుధవారం నాడు స్వామివారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది.ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠకు భక్తులు విశేషంగా పాల్గొని దేవుని కృపకు పాత్రులు



కావాలని ఆలయ కమిటీ కోరారు.గురువారం మధ్యాహ్నం మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు కలగ వర ప్రసాద్ శర్మ,ఆలయ పెద్దలు నీలాపు నరసింహారెడ్డి,శేఖర్ లు ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠను, మహ అన్నదాన కార్యక్రమాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

# కంగనా, మమతపై వివాదాస్పద వ్యాఖ్యలు

**ఈసీ షోకాజ్ నోటీసులు**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ మహిళా నేత సుప్రియా శ్రీనాథే, బీజేపీ నేత దిలీప్ ఘోష్‌లకు కేంద్ర ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మహిళలను కించపరిచేలా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈసీ ఈ చర్యలు చేపట్టింది.ఇది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎన్నికల కోడ్)ని ఉల్లంఘించినట్లు ఈసీ తెలిపింది. మార్చి 29 సాయంత్రం 5 గంటల వరకు సుప్రియా శ్రీనాథే, దిలీప్‌ఘోష్ తమ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని పేర్కొంది. కాగా హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానం నుంచి కంగనా రనౌత్‌ను బీజేపీ ఎన్నికల బరిలోకి దించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కంగనా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ సుప్రియా శ్రీనాథే సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆమె వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారమే రేపాయి. అనంతరం ఆమె ట్వీట్‌కు కంగనా ధీటుగా బదులిచ్చారు. అయితే ఆ పోస్టు తాను చేయలేదని, తన సోషల్ మీడియా అకౌంట్ యాక్సెస్ కలిగిన ఎవరో చేసి ఉంటారని సుప్రియా తెలిపారు.మరోవైపు పశ్చిమ బెంగాల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ కూడా



మహిళా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడంపై ఎన్నికల సంఘం సీరియస్ అయింది. బర్ధమాన్-దుర్గాపూర్ లోక్‌సభ స్థానం నుంచి లోక్‌సభ బరిలో నిలిచచిన దిలీప్ ఘోష్ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ కుటుంబ నేపథ్యాన్ని ఎగతాళి చేశారు. రాష్ట్ర కుమార్తెగా చెప్పుకుంటున్న మమతా. ముందుగా తన తండ్రి ఎవరో నిర్ణయించుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే మహిళల గౌరవాన్ని తగ్గిస్తూ.. అభ్యంతరకరమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేశారంటూ ఇరు నేతలకు ఈసీ షోకాజ్ నోటీసులు ఇచ్చింది.

# 88 స్థానాలకు నేడు నోటిఫికేషన్

న్యూఢిల్లీ: సార్వత్రిక పోరులో రెండో విడత ఎన్నికల ప్రక్రియకు రంగం సిద్ధమైంది. రెండో విడతలో భాగంగా దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలతో పాటు ఔటర్ మణిపూర్‌లోని ఒక స్థానానికి ఏప్రిల్ 26న పోలింగ్ జరుగనుంది.
ఇందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీ చేయనుంది. వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు.




జమ్మూకశ్మీర్ మినహా 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 5న జరుగనుంది. జమ్మూ కశ్మీర్‌లో మాత్రం నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 6న జరుగుతుంది. రెండో విడతలో అస్సాం, బిహార్, ఛత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీర్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్తాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. వీటితోపాటు మహారాష్ట్రలోని అకోలా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం, రాజస్తాన్‌లోని భాగిడోరా అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయి.

# వైసిపి పాలనతో విసిగిపోయిన జనం

## మళ్లీ టిడిపికే పట్టం కడతారు:కొల్లు

మచిలీపట్నం,మార్చి27: వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అన్ని వర్గాల వారు ఎందుకు ఓటేశామా అంటున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. జగన్‌రెడ్డి రాక్షస పాలనకు అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. టీడీపీ హయాంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఐదేళ్లలో బందరు నియోజకవర్గలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. కొనకళ్ళ నారాయణరావు ఎంపీగా ఉన్న సమయంలో జాతీయ రహదారి నిర్మించడం జరిగిందన్నారు. బందరు పోర్టు నిర్మాణానికి భూములు సేకరించామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే రివర్స్ టెండర్‌తో
పోర్టు పనులు ఆగిపోయాయన్నారు. జి ప్లస్ 3 ఇళ్లు ఇస్తామన్న సీఎం జగన్ మాట తప్పారన్నారు. జగన్ అధికారంలో వచ్చిన నాటి నుంచి కక్షసాధింపు చర్యలు తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. అమరావతి రాజధానిని కాదన్న జగన్‌కు పుట్టగతులుండవన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి పునరంకితం కావాలన్నారు. చంద్రబాబు హయాంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టును నిర్మించిన ఘనత దక్కిందన్నారు. పట్టిసీమను తీసుకువచ్చి రైతులకు సాగునీరందించారన్నారు. జగన్‌రెడ్డి హయాంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వానికి ఇచ్చిన ధాన్యానికి ఇప్పటి వరకు చాలా మంది రైతులకు డబ్బు చెల్లించలేదన్నారు. వైసీపీకి ఓటు వేయలేదని, తమకు తాగునీరందించడం లేదని మహిళలు వాపోతున్నారని అన్నారు. పేదలపై భారాలు వేయటమే తప్ప మరొకటి తెలియదని విమర్శించారు. పార్టీ సభ్యత్వం 29నుంచే నమోదు అవుతుందన్నారు. రాష్ట్రంలో నాటుసారా, కల్తీ మద్యం ఏరులై పారుతోందన్నారు. జంగారెడ్డిగూడెంలో కల్తీసారా తాగి 42మంది మరణిస్తే సహజ మరణాలని సీఎం జగన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు.



# శ్రీనువైట్ల, గోపీచంద్ సినిమాకు నిర్మాతల కష్టాలు





చాలా కాలం తరువాత దర్శకుడు శ్రీను వైట్ల మళ్ళీ ఒక సినిమా మొదలెట్టారు. ఈసారి గోపీచంద్ తో ప్లాన్ చేశారు, వేణు దోనేపూడి అనే నిర్మాత చిత్రాలయం బ్యానర్ మీద ఈ సినిమాని గత సంవత్సరం సెప్టెంబర్ లో మొదలెట్టారు. షూటింగ్ కూడా కొంత అయింది. అయితే ఈ సినిమా షూటింగ్ మొదలెట్టిన కొన్ని రోజులకే నిర్మాత వేణు దోనేపూడి చేతులెత్తేసినట్టు పరిశ్రమలో ఒక టాక్ నడిచింది. అతనికి తెలిసిన ఇంకో నిర్మాత దగ్గర కొంత డబ్బులు తీసుకొని మరికొన్ని రోజులు షూటింగ్ చేసినట్టుగా సమాచారం. అయితే ఆమధ్య 'భీమా' ప్రచారాలకు వచ్చిన గోపీచంద్ ని తను చేస్తున్న శ్రీను వైట్ల సినిమా గురించి, ఆ సినిమా నిర్మాతలు మారుతున్నారా అన్న ప్రశ్న అడిగితే తనకు తెలియదని దాటవేసారు. 'నేను శ్రీను వైట్లతో మాట్లాడి చాలా రోజులు అయింది, ఈ 'భీమా' సినిమా ప్రచారాల్లో వున్నాను' అని తప్పుకున్నారు గోపీచంద్. అయితే అప్పటికే ఆ సినిమా నిర్మాత వేణు దోనేపూడి తన దగ్గర డబ్బులు లేవని, ఈ ప్రాజెక్ట్ కి ఇంక తాను పెట్టలేను అని చెప్పేసారు అని పరిశ్రమలో టాక్ నడిచింది. అయితే ఈ ప్రాజెక్ట్ ని 'మజిలీ' సినిమా నిర్మాతలు సాహు, హరీష్ పెద్ది తీసుకుంటారని ఆమధ్య ఒక ప్రచారం కూడా పరిశ్రమలో నడిచింది. ఎందుకంటే ఆ నిర్మాతలు వేణు కి బాగా తెలిసినవారు అని, వాళ్ళ దగ్గర కూడా కొంత డబ్బు తీసుకున్నారు అని ఒక టాక్ నడిచింది. కానీ ఇప్పుడు అనూహ్యంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ పేరు వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిపి వేణు దోనేపూడి ఈ సినిమాని నిర్మించనున్నారని ఒక అధికార ప్రకటన వచ్చింది. అంటే ఈ సినిమా తిరిగి తిరిగి మళ్ళీ పీపుల్ మీడియా వాళ్ళ దగ్గరకి వచ్చిందని అనుకుంటున్నారు. అయితే మరి 'మజిలీ' నిర్మాతలు ఎందుకు తప్పుకున్నారో తెలియదు కానీ, ఈ ఆగిపోయిన సినిమాకి నిర్మాత టిజి విశ్వప్రసాద్ తీసుకోవటం ఆసక్తికరం. చాలా కాలం తరువాత మళ్ళీ మంచి విజయంతో రావాలన్న దర్శకుడు శ్రీను వైట్ల సినిమాకి ఇలా కష్టాలు మొదట్లోనే ఆరంభం అయ్యాయి. అయితే ఇప్పుడు పెద్ద సంస్థ అయిన టిజి విశ్వప్రసాద్ తీసుకున్నారు కాబట్టి ఈ సినిమా విజయవంతంగా షూటింగ్ పూర్తి చేసుకొని విడుదల అవుతుంది అనే నమ్మకం దర్శకుడికి, నటుడు గోపీచంద్ కి ఇప్పుడు వచ్చి ఉంటుంది అని అంటున్నారు.



# రామ్‌చరణ్‌కు పుష్ప బర్త్‌డే విషెస్

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు చరణ్‌కు బర్త్‌డే విషెస్ తెలియజేసారు. చరణ్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బర్త్‌డే విషెస్ తెలిపాడు. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను పోస్ట్ చేశాడు. హ్యాపీ బర్త్ డే మై మోస్ట్ స్పెషల్ కజిన్.. లవ్ యూ అంటూ విషెస్ తెలిపాడు అల్లుఅర్జున్. ఇక ఈ వీడియో చూస్తే.. బన్నీ, చెర్రీ ఏదో ఈవెంట్‌లో ఇద్దరు కలిసి డ్యాన్స్ చేస్తున్నట్లు ఉంది. కాగా ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఫ్యామిలీ స్టార్ ప్రచార ప్రమోషన్లు షురూ



టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.

. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది.

'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ కూడా మార్చి 28న విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఈ మూవీ విడుదలకు ఇంకా 8 రోజులే ఉండటంతో సినిమా విజయం సాధించాలని హోమం నిర్వహించింది శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్. ఎస్‌వీసీ బ్యానర్ అధినేత దిల్‌రాజ్‌తో పాటు శిరీష్ ఈ హోమం నిర్వహించగా.

. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ వచ్చాడు. ఇక హోమంలో పాల్గొన్న విజయ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# లండన్‌లో ఇల్లు కొనేసిన ప్రభాస్



ప్రభాస్ లండన్లో ఇల్లు కొన్నాడన్న వార్త ఇప్పుడు అక్కడా ఇక్కడా ప్రచారంగా మారింది. 'కల్కి 2898 ఏడీ' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు ప్రభాస్ తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది.

లండన్‌లో విలాసవంతమైన ఇంటిని ఆయన కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. సినిమా షూట్స్, వెకేషన్స్ కోసం అక్కడికి వెళ్లినప్పుడల్లా అదే ఇంట్లో ఉండేవారని.. రూ.కోటి వరకు అద్దె చెల్లించేవారని సమాచారం. ఆ ఇల్లు బాగా నచ్చడంతో భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'సలార్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రభాస్. ఎపిక్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది రూపుదిద్దుకుంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' కోసం వర్క్ చేస్తున్నారు. భారీ బ్జడెట్‌తో సైన్స్ ఫిక్షన్ మూవీగా ఇది తెరకెక్కుతోంది. దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ప్రభాస్ పోషిస్తోన్న భైరవ పాత్రను ఉద్దేశించి ఇటీవల నిర్మాత స్వప్నదత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భైరవ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలుస్తుందన్నారు. మరోవైపు, మారుతితో 'రాజాసాబ్', ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2' చేస్తున్నారు ప్రభాస్.

Printed and Published and Owned by Dr.K. HARINATH REDDY on behalf of Abhyudaya Publications, Cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist, Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist., Andhra Pradesh, RNI No. APTEL/2012/46940, Editor : Gudur Gopal, e-mail: sreechakratelugu@gmail.com.